# పాలకుర్తి వాణి

మన పల్లె.. మన ముచ్చట్లు



WANTED విలేకరులు కావలెను

పాలకుర్తి వాణి దినపత్రికలో పనిచేయుటకు జిల్లా స్టాఫర్లు, మండల విలేకరులు కావలెను. తెలుగు భాషపై పట్టు, ప్రజా సమస్యలు, సమకాలీన రాజకీయాలపై అవగాహన ఉండి.. రాయగల వారికి ఇదే మా ఆహ్వానం..

9866366702, 9963261745





సంపుటి : 01 | సంచిక : 40 | వరంగల్ | ఆదివారం, 19 అక్టోబర్ 2025 | పేజీలు : 03




# మెరుగైన న్యాయ సేవలు అందించాలి

## హైకోర్టు న్యాయమూర్తి విజయసేన్ రెడ్డి

పాలకుర్తి వాణి, జనగామ : కోర్టులకు వచ్చే కక్షిదారులకు మెరుగైన న్యాయ సేవలు అందించాలని హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ విజయసేన్ రెడ్డి సూచించారు. జనగామ పట్టణ శివారు చంపక్ హిల్స్‌లో 10 ఎకరాల్లో జనగామ జిల్లా నూతన కోర్టు భవన నిర్మాణ సముదాయాలకు శనివారం ఆయన శంకుస్థాపన చేశారు. అనంతరం నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతూ జిల్లా కేంద్రాల్లో కొత్తగా నిర్మించే భవనంలో అన్ని సౌకర్యాలు ఉంటాయని తెలిపారు. మౌలిక వసతుల కల్పనకు చర్యలు చేపట్టామన్నారు. కక్షిదారులు కేసులు పెండింగ్ లేకుండా పరిష్కరించాడానికి కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో హైకోర్టు న్యాయమూర్తులు సుద్దాల చలపతి రావు, మధుసూదన్ రావు, రాజేశ్వరరావు, జిల్లా ప్రధాన న్యాయమూర్తి బి.ప్రతిమ, జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్, డిసిపి రాజమహేంద్ర నాయక్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ పథకాలల్లో నిర్లక్ష్యం తగదు

**ఉన్నతాధికారులకు సీఎం రేవంత్‌రెడ్డి హెచ్చరిక**

**పాలకుర్తి వాణి, హైదరాబాద్ :**

రాష్ట్రంలో అమలు చేస్తున్న ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలులో నిర్లక్ష్యం వహిస్తే తగదని సీఎం రేవంత్ రెడ్డి అధికారులకు హెచ్చరించారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రెండేళ్లు గడిచిన కొంతమంది అధికారులు నిర్లక్ష్యం వల్ల, వారి పనితీరు మారలేదని ఆయన అన్నారు. రెండేళ్లయినా కొందరు అధికారుల తీరు మారలేదని తెలిపారు. కొంతమంది అధికారులు వారి సొంత నిర్ణయాలతో ప్రభుత్వానికి చెడ్డపేరు తేవద్దని అన్నారు. పనుల పురోగతిపై సీఎస్ నిరంతరం సమీక్ష చేయాలని సూచించారు. ఫైళ్లు ఆగిపోకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. కేంద్ర నిధులు, గ్రాంట్ల కోసం ఫ్రెంచ్ ప్రారంభించాలని అన్నారు. ప్రతివారం సీఎస్, సీఎంఓ అధికారులు నివేదిక ఇవ్వాలని పేర్కొన్నారు.



# ప్రజాస్వామ్య విధానాల్లోనే డీసీసీ ఎన్నికలు

## ఎమ్మెల్యే యశస్విని రెడ్డి



**పాలకుర్తి వాణి, హైదరాబాద్:** ఖైరతాబాద్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్ష ఎన్నికల ప్రక్రియలో భాగంగా చివరి రోజు ఖైరతాబాద్ లో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఏఐసీసీ అబ్జర్వర్ శక్తిసింగ్ గోయల్ జిల్లా స్థాయి కార్య కలాపాలను సమీక్షించారు. ఈ సందర్భంగా టీపీసీసీ అబ్జర్వర్ పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి శక్తిసింగ్ గోయల్ ని మర్యాదపూర్వకంగా కలిసి, ఖైరతాబాద్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్ష ఎన్నికలపై సమీక్ష జరిపారు.ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం పారదర్శకమైన, ప్రజాస్వామ్య విధానంలోనే జిల్లా అధ్యక్ష ఎన్నికలు జరుగుతున్నాయని అన్నారు. కాంగ్రెస్ పార్టీ కోసం కృషి చేసిన సీనియర్ నాయకులకు తగిన గౌరవం, ప్రాధాన్యం లభించాలనే దిశగా ఆధిష్టానం కృషి చేస్తోందని తెలిపారు.ఈ సందర్భంగా ఏఐసీసీ అబ్జర్వర్ శక్తిసింగ్ గోయల్ మాట్లాడుతూ జిల్లా స్థాయిలో కార్యకర్తల అభిప్రాయాలు సేకరించి, ఆధిష్టానానికి సమగ్ర నివేదిక అందజేస్తాం. కాంగ్రెస్ పార్టీ ప్రజలకు దగ్గరగా ఉండే విధంగా శ్రద్ధ తీసుకుంటుంది అని పేర్కొన్నారు. సమావేశంలో ఖైరతాబాద్ జిల్లా కాంగ్రెస్ కమిటీ సీనియర్ నాయకులు, బ్లాక్ అధ్యక్షులు, మహిళా కాంగ్రెస్, యువజన కాంగ్రెస్ ప్రతినిధులు పాల్గొన్నారు.

# బంద్ సంపూర్ణం

- **వివిధ రాజకీయ పార్టీ నేతలు.**
- **వేరువేరుగా పార్టీ నేతల ఆధ్వర్యంలో బందులో పాల్గొన్న నాయకులు**



**పాలకుర్తి వాణి, పాలకుర్తి :** రాష్ట్ర వ్యాప్తంగా బీసీ సంఘాలు ఇచ్చిన రాష్ట్ర బంద్ కు శనివారం జనగాం జిల్లా పాలకుర్తి నియోజకవర్గం తో పాటు పాలకుర్తి,కొడకండ్ల దేవరుప్పుల, తొర్రూరు రాయపర్తి, పెద్దవంగర మండలాల్లో వివిధ రాజకీయ పార్టీల నేతలు పార్టీ జెండాలు చేతబ్బుని బందులో పాల్గొన్నారు. పాలకుర్తి మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బ్లాక్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు రాపాక సత్య నారాయణ, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గిరగాని కుమారస్వామి గౌడ్, బిజెపి పార్టీ మండల అధ్యక్షుడు మారం రవికుమార్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పసునూరి నవీన్ కుమార్ సిపిఐ ఎంఎల్ నాయకులు గుమ్మడి రాజుల సాంబయ్య, ప్రజా సంఘాలు స్వచ్ఛంద సంస్థలు బందులో పాల్గొన విజయవంతం చేశారు. ఆయా రాజకీయ పార్టీ నేతలు వేరువేరుగా పార్టీ జెండాలు పట్టుకొని బందును విజయవంతం చేశారు. కిరణ్ షాపులు, వాణిజ్య వ్యాపార హోటల్లు మన షాపులు పూర్తి సంఘీభావం పలికారు.















Printed and Published by **DHEERAVATH SREENU NAIK** on behalf of DHEERAVATH SREENU NAIK, Printed at SHASHI PRINTING PRESS Flat No.58675/9/6, Ashok Nagar, Kamareddy, Tela gana, 503111., Published at 4-109/3, Palakurthy, Jangaon District. Telangana , 506252, editor DHEERAVATH SREENU NAIK. Ph : **9866366702**, RNI: TGTEL/25/A2341